TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :27 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.21.08.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




# ఢిల్లీ సీఎంపై దాడి



న్యూఢిల్లీ : అమృత్ తెలంగాణ: ప్రజల నుంచి ఫిర్యాదులు అందుకునేందుకు ప్రతీ వారం నిర్వహిస్తున్న 'జన్ సున్‌వాయి' కార్యక్రమంలో పాల్గొన్న ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై బుధవారం దాడి జరిగింది. సివిల్ లైన్స్‌లోని ముఖ్యమంత్రి అధికార నివాసం వద్ద ఈ కార్యక్రమం జరుగుతోంది. ఆ సందర్భంగా నిందితుడు దగ్గరగా వచ్చి ఏవో పత్రాలు అందించి ఒక్కసారిగా ఆమెపై దాడికి పాల్పడ్డాడు. ఆమె చేతిని పట్టుకుని తన వైపునకు గుంజాడు. ఈ సందర్భంగా కొన్ని తోపులాటలు జరిగాయి. అక్కడున్న వారు వెంటనే ఆ వ్యక్తిని పట్టుకున్నారు. అనుకోని ఈ చర్యతో ముఖ్యమంత్రి దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు. దాడి జరిపిన వ్యక్తిని పోలీసులు రాజేష్ భాయి ఖిమ్‌జీ భాయి సకారియా (42)గా పోలీసులు గుర్తించారు. రాజ్‌కోట్ నివాసి అని చెప్పారు. వెంటనే దర్యాప్తు చేపట్టారు. రాజ్‌కోట్‌లో గల నిందితుడి తల్లిని గుజరాత్ పోలీసులు ప్రశ్నించారు. తన కుమారుడు ఆటో రిక్షా డ్రైవర్ అని, జంతు ప్రేమికుడని, ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదని ఆమె తల్లి చెప్పారు. వీధి కుక్కలపై ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పట్ల తన కుమారుడు తీవ్ర అసంతృప్తితో వున్నాడని ఆమె తెలిపారు. అందుకే నిరసన తెలియచేయడానికి ఢిల్లీకి వెళ్లాడని చెప్పారు. కాగా ఏం జరిగిందో తెలుసుకోవడానికి పోలీసులు సిసిటివి ఫుటేజీ చూస్తున్నారు. ఈ దాడి వెనుక గల ఉద్దేశ్యాలను తెలుసుకోవడానికి ఆ వ్యక్తిని ప్రశ్నిస్తున్నారు. పోలీసు కమిషనర్ ఎస్.బి.కె.సింగ్ నేరుగా సీఎం నివాసానికి వెళ్ళి మాట్లాడారు.

మా స్ఫూర్తిని దెబ్బతీయలేరు

"ఇది తనపై జరిగిన దాడి కాదని, ఢిల్లీకి, ప్రజలకు మంచిగా సేవలందించాలన్న తమ కృతనిశ్చయంపై జరిగిన పిరికిపంద దాడి" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఇలాంటి దాడులు తన స్ఫూర్తిని దెబ్బతీయలేవని ఆమె పేర్కొన్నారు. దాడి జరిగిన వెంటనే తాను షాక్‌లో వుండిపోయానన్నారు. ఇప్పుడు బానే వుందని చెప్పారు. తన గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆమె ఎక్స్‌లో పోస్టు పెట్టారు. త్వరలోనే విధులకు హాజరవుతానని చెప్పారు. కాగా ఈ దాడిని బీజేపీ ఖండించింది. ముఖ్యమంత్రి తలకు స్వల్పంగా గాయమైందని ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ చెప్పారు. తలకు తేలికపాటి దెబ్బ తగిలింది. అంతేగానీ ఆమెను కొట్టారు, రాళ్ళు విసిరారు అని వస్తున్న వార్తలు నిరాధారమని చెప్పారు. రాజకీయాల్లో ఇలాంటి సంఘటనలు ఖండించదగినవని అన్నారు.

బీజేపీ వర్సెస్ ఆప్ !

ముఖ్యమంత్రిపై దాడి వ్యవహారం కాస్తా బీజేపీ, ఆప్ మధ్య గొడవగా మారిపోయింది. ముఖ్యమంత్రి డ్రామా ఆడుతున్నారని కిరారి ఆప్ ఎంఎల్‌ఏ అనీల్ ఝా విమర్శించారు. దాడి కథ సృష్టించడానికి ముఖ్యమంత్రే అక్కడ ఆ వ్యక్తిని పెట్టారని, అంతేగానీ దాడేమీ జరగలేదని ఝా అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. "ఇదేనా మీ అధికార వైఖరి? దాడేమీ జరగలేదు, ముఖ్యమంత్రి డ్రామా సృష్టించారని మీ ఎంఎల్‌ఏ అంటున్నారు. మీరెందుకు దాడిని ఖండించలేదు? ఇలాంటి చర్యల్లో పాల్గొన్న చరిత్ర మీకుంది కాబట్టి ఆప్ కుట్ర దీని వెనుక వుండవచ్చని నాకనిపిస్తోంది." అంటూ ఢిల్లీ బీజేపీ కార్యదర్శి హరీష్ ఖురానా ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దాన్ని ఆప్ చీఫ్ కేజ్రీవాల్‌కు ట్యాగ్ చేశారు. రేఖాగుప్తా తనకు 27ఏండ్ల నుంచి తెలుసునని, తాను కూడా గతంలో బీజేపీలో వుండేవాడినని ఝా పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు ఒక సంఘటన గుర్తుకువస్తోందన్నారు. విద్యార్థి సంఘానికి ఆమె అధ్యక్షురాలిగా,తాను ఉపాధ్యక్షుడిగా వున్నపుడు విదేశీ బ్యూటీ ఉత్పత్తులకు వ్యతిరకంగా నిరసన నిర్వహిస్తున్నామని, ఆసమయంలో ఆమె తన వెంట్రుకలను కొన్నింటిని కాల్చాల్సిందిగా తనను కోరిందని ఝా గుర్తు చేసుకున్నారు. అందాల ఉత్పత్తులను దగ్ధం చేస్తున్నపుడు తానుగాయపడినట్లు చూపేందుకే ఆమె అలా చేయమన్నారని, కాబట్టి ఆమెకు ఇలాంటివేమీ కొత్త కాదని ఝా చెప్పారు. ఆమెను, బీజేపీని నాటకాల కంపెనీ, చోర్ మేనేజర్‌గా ఆయన అభివర్ణించారు.

# చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు త్వరలో బ్రేక్ఫాస్ట్ స్కీమ్‌ను రాష్ట్రమంతటా ప్రారంభిస్తామని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) ప్రకటించారు. ప్రయోగాత్మకంగా హైదరాబాద్‌లో 139 కేంద్రాల్లో ఆ పథకాన్ని అమలు చేయగా అక్కడ 30 శాతం పిల్లలు అదనంగా పెరిగారని చెప్పారు. అంగన్వాడీ నూతన భవనాల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామని హామీనిచ్చారు. హైదరాబాద్‌లోని ఎర్ర మంజిల్‌లో గల మిషన్ భగీరథ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యకలాపాలపై మంత్రి సమీక్షించారు. సమావేశంలో ఆ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, జాయింట్ డైరెక్టర్లు, రీజినల్ జాయింట్ డైరెక్టర్లు, అన్ని విభాగాల హెచ్‌ఓడీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలని సూచించారు. మంజూరైన 1025 అంగన్వాడీ భవనాలలో ఇప్పటివరకు 625 ప్రాంతాల్లోనే స్థలాలు గుర్తించారనీ, మిగిలిన ప్రాంతాల్లో స్థల గుర్తింపు తక్షణం పూర్తిచేయాలని ఆదేశించారు. పనుల జాతరలో నూతన భవనాలను శంకుస్థాపనలు చేయించాలనీ, పూర్తయిన 22 అంగన్వాడీ కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యేల చేత ప్రారంభించాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల యూనిఫాం చీరల తయారీ పూర్తయి జిల్లా కేంద్రాలకు చేరాయనీ, వాటిని తక్షణమే పంపిణీ ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి చిన్నారికి ఉదయం 100 మిల్లీలీటర్ల పాలు అందించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామనీ, ప్రతి వారం ఒక రోజు ఎగ్ బిర్యానీ, ఒక రోజు వెజిటేబుల్ కిచిడి వడ్డించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు కూర్చునేలా పంపిణీ చేస్తున్న లాంగ్ టేబుల్స్ ఎత్తు పెంచాలని డిమాండ్ మేరకు మార్పులు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం తమ శాఖ పరిధిలో తొమ్మిది వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ సేవలందిస్తున్నాయనీ, మరో ఐదు హాస్టల్స్ నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఫేస్ రికగ్నిషన్ సిస్టం ద్వారా పోషకాహారం అందిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలోనిలవడంపట్లమంత్రి సీతక్క సిబ్బందిని అభినందించారు.

# యువతకు రాజీవ్ గొప్ప స్ఫూర్తి




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: దేశ యువతకు రాజీవ్‌గాంధీ గొప్ప స్ఫూర్తి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని చెప్పారు. దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన తన ప్రాణాలర్పించారని గుర్తు చేశారు. పారదర్శక పరిపాలన అందించేందుకు సాంకేతికతను జోడించాలంటూ ముందుగానే ఆయన ఆలోచన చేశారని తెలిపారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్తును నిర్ణయించే అవకాశం కల్పించారని కొనియాడారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేసుకుని 21 ఏండ్లు నిండిన వారు శాసనసభకు పోటీ చేసేలా చట్టాన్ని సవరించేందుకు కృషి చేస్తామన్నారు. ఆ కలలన్నీ సాకారం కావాలంటే దేశానికి ఆయన ప్రధాని కావాలని సీఎం ఆకాంక్షించారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం వద్ద రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లను కల్పించిన దార్శనికుడన్నారు. కంప్యూటర్‌ను ఆయన దేశానికి పరిచయం చేశారని గుర్తు చేశారు. టెలికాం రంగంలో ఆయన విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. ఆయన స్ఫూర్తితోనే ఆనాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి పునాది పడిందని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళతామన్నారు. సంక్షేమం, అభివృద్ధితోపాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ లాంటి సామాజిక సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. రాజీవ్‌గాంధీ స్ఫూర్తితో రాహుల్ గాంధీని ప్రధానిగా చేసే వరకు విశ్రమించబోమని చెప్పారు. కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మెన్లు, కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు.

## యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి




నంగునూరు : అమృత్ తెలంగాణ: మాజీ సీఎం కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగితే.. ఈ సీఎం రేవంత్‌రెడ్డి యూరియా కోసం రైతులతోనే పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. సద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బుధవారం మహిళాశక్తి స్వగృహ భోజనశాల, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆనగోని లింగంగౌడ్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. 51 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డికి యూరియా ఇచ్చే తెలివి.. ముందుచూపు లేదని విమర్శించారు. అందాల పోటీలపై పెట్టిన శ్రద్ధ, యూరియా సరఫరాలో లేదన్నారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదన్నారు. మంత్రులను, కాంగ్రెస్ నేతలను తిరగనివ్వం.. ఎక్కడికక్కడా అడ్డుకుంటామని హెచ్చరించారు. వెంటనే రైతులకు సరిపడా యూరియా అందించాలని, లేదంటే ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ ఫెయిల్ అయిందన్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు వినియోగదారులకే దక్కాలి



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: జీఎస్టీ తగ్గింపు, మినహాయింపు ప్రయోజనాలు వినియోగదారులకే అందాలని పలు రాష్ట్రాల ఆర్థిక మంత్రులు తెలిపారు. వ్యక్తిగత జీవిత, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియం చెల్లింపులపై జీఎస్టీని మినహాయించే కేంద్రం ప్రతిపాదనను వారు ఆహ్వానించారు. ఈ మేరకు తమ మద్దతును తెలిపారు.. న్యూఢిల్లీలో జీఎస్టీ కౌన్సిల్ పరిహార సెస్సు, ఆరోగ్యం, జీవిత బీమా, రేటు హేతుబద్ధీకరణపై మంత్రుల బృందం (జీఓఎం) సమావేశాల్లో ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులు పాల్గొని తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు చేశారు. కేంద్రం జీఎస్టీ సంస్కరణల ప్రతిపాదనలపై చర్చించటానికి ఏర్పాటు చేసిన ఈ సమావేశాల్లో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రులు, పలు రాష్ట్రాల నుంచి ఆర్థిక మంత్రులు పాల్గొన్నారు. ఆరోగ్యం, జీవిత బీమాపై జీఓఎం సమావేశం అనంతరం ప్యానెల్ కన్వీనర్ బీహార్ ఉపముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. జీవిత, ఆరోగ్య బీమా పాలసీలపై ట్యాక్స్ రేటును తగ్గించే కేంద్ర ప్రతిపాదనకు అన్ని రాష్ట్రాలూ ఆమోదం తెలిపాయన్నారు. దీనికి సంబంధించిన నివేదికను జీఎస్టీ కౌన్సిల్‌కు అందిస్తామన్నారు. ట్యాక్స్ రేట్లపై తుది నిర్ణయాన్ని కౌన్సిల్ తీసుకుంటుందని చెప్పారు. ప్రస్తుతం హెల్త్, ఆరోగ్య బీమా పాలసీలపై 18 శాతం జీఎస్టీ ఉన్నది. 2023–24లో ఆరోగ్య బీమా మీద జీఎస్టీ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 8,262.94 కోట్లను ఆర్జించాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ వచ్చే నెలలో సమావేశం కానున్నది. జీఎస్టీ సంస్కరణలు దీపావళి బహుమతి అంటూ స్వాతంత్ర్యోత్సవ ప్రసంగంలో ఎర్రకోట వేదికగా ప్రధాని మోడీ ప్రకటించిన విషయం విదితమే. కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చతుర్వేది అధ్యక్షతన పరిహార సెస్‌పై జీఓఎం సమావేశం జరిగింది. ఇందులో మంత్రులు తమ అభిప్రాయాలు తెలిపారు. ఇక జీఎస్టీ రేటు హేతుబద్దతపై ఆరుగురు సభ్యుల జీఓఎం సమావేశం సామ్రాట్ చౌదరీ అధ్యక్షతన గురువారం జరగనున్నది. ఇందులో కేంద్రం ప్రతిపా దించిన పన్ను శ్లాబుల గురించి చర్చించనున్నారు. ఎస్‌బీఐ రీసెర్చ్ రిపోర్ట్ ప్రకారం జీఎస్టీ సంస్కరణలకు కేంద్రం చేసిన ప్రతిపాదనతో ప్రభుత్వ ఎక్స్‌చెకర్‌కు ఏడాదికి రూ. 85వేల కోట్ల భారం పడనున్నది.

సంస్కరణలు ఆత్మనిర్భర్ ప్రయాణానికి నాంది : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

జీఓఎం సమావేశానికి ముందు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు భారతదేశం ఆత్మనిర్భర్ భారత్‌గా మారే ప్రయాణానికి నాంది పలుకుతాయని అన్నారు. ఈ సంస్కరణలు నిర్మాణాత్మక సంస్కరణలు, రేటు హేతుబద్ధీకరణ, జీవన సౌలభ్యం వంటి మూడు కీలక స్తంభాలపై ఆధారపడి ఉన్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపింది.


# త్వరలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ నియామకాలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: త్వరలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల మంజూరు చేసి నియామకాలు చేపడుతామని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులతో ఆయన సమీక్షించారు. ప్రతి కేసులోనూ దోషులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జనాలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇస్తూ, మెడిసిన్ అమ్మకాలు జరుపుతున్న కంపెనీలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పూరియస్, నాట్ స్టాండర్డ్ డ్రగ్స్ తయారు చేస్తున్న ఫార్మా కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, అమ్మకందారులపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. మెడిసిన్ అనేది ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశం అని, ఈ విషయంలో ఎలాంటి ఉపేక్ష పనికిరాదని స్పష్టం చేశారు. పదే పదే నిబంధనలు ఉల్లఘింస్తున్న సంస్థలను చట్టప్రకారం శాశ్వతంగా మూసివేయాలని ఆదేశించారు. నకిలీ, నిషేధిత మందుల తయారీ, అమ్మకం దారులపై అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని మంత్రి ఆదేశించారు. మెడిసిన్‌ను ఆహార పదార్థాలుగా చూపిస్తూ, వాటి తయారీ, అమ్మకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. యాంటి బయాటిక్ రెసిస్టెన్స్ అనేది పెద్ద ముప్పుగా పరిణమిస్తోందనీ, నిబంధనలు ఉల్లంఘించి యాంటి బయాటిక్స్ అమ్మకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు ప్రేరేపిత మెడిసిన్ అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీసీఏ డీజీని మంత్రి ఆదేశించారు. డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ అప్‌గ్రేడేషన్ పనులను స్పీడప్ చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు క్వాలిటీ మెడిసిన్, క్వాలిటీ ఫుడ్ అందించే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.సమీక్షా సమావేశంలో డీసీఏ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం 2024 జనవరి నుంచి 2025 జులై వరకు సాధించిన ప్రగతిని వివరించారు. 2024లో 25,939 తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన 4,142 సంస్థలపై, 2025లో జనవరి నుంచి జులై వరకు 16,481 తనిఖీలు చేసి నిబంధనలు ఉల్లంఘించిన 2,827 సంస్థలపై చర్యలు తీసుకున్నామన్నారు. 2024 జనవరి నుంచి 2025 జులై వరకు 7,200 మెడిసిన్ నమూనాలను టెస్ట్ చేయగా, అందులో 186 నాసిరకం మెడిసిన్‌గా తేలిందనీ, సంబంధిత సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకున్నట్టు మంత్రికి తెలిపారు. దాదాపు 700 కేసులు నమోదు చేసినట్టు వివరించారు.

## మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 20 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నంలో గత నాలుగు రోజుల క్రితం నుండి బోడ రవి - ప్రమీల అనే దంపతులు కనిపించకుండా పోయినారు, వారి కుటుంబ సభ్యులు చాలా వరకు వెతికారు, ఆచూకీ తెలియక పోవడంతో చివరకు పోలీసులకు ఫిర్యాదు చేసిన కూతురు మీనాక్షి, మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు. ఎవరికైనా కనిపించిన ఎడల ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్,సెల్: 8712656795 కి సమాచారం అందించగలరనీ పోలీసులు తెలియజేశారు.

## మెట్ పల్లిలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 20 మెట్ పల్లిలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బుధవారం ఆయన విగ్రహానికి నివాళులర్పించింది. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్తూ కంప్యూటర్ రంగంలో విప్లవాత్మక మార్పులకు పునాదులు వేశారని, నవ శఖానికి నాంది పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## వినాయక విగ్రహాల తరలింపులో జాగ్రత్తలు పాటించాలి

### విద్యుత్ శాఖ ఇంజనీర్: మధుసూదన్



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 20 వినాయక చవితి సందర్భంగా విగ్రహాల తరలింపులో జాగ్రత్తలు పాటించాలని అజాగ్రత్త ,అశ్రద్ధ ఉండకూడదని మెట్ పల్లి డివిజనల్ విద్యుత్ శాఖ ఇంజనీర్ మధుసూదన్ బుధవారం సూచించారు. ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు, ఇంటర్నెట్ కేబుల్ తీగలు అడ్డంకిగా మారకుండా చూడాలని, వాడుకలో లేని కేబుల్ తీగలను తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సూచనలను పాటించకపోతే విద్యుత్ శాఖ స్వయంగా తొలగిస్తుందని తెలిపారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## భూ భారత్ నివేదికలు పరిశీలించాలి : అదనపు కలెక్టర్ బి ఎస్ లత



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 20 జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత బుధవారం ఇబ్రహీంపట్నం మండలంలోని తహశీల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. భూ భారత్ నివేదికలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గోదుర్ గ్రామంలోని రాజరాజేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును సందర్శించి, ఖరీఫ్ 2024-25 బియ్యాన్ని త్వరగా మిల్లింగ్ చేసి అప్పగించాలని మిల్లు యజమానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, తహశీల్దార్ వరప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్లు, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి : విద్యుత్ శాఖ ఏఈ



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 20 జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వెల్లుల్ల విద్యుత్ ఉప కేంద్రంలో విద్యుత్ శాఖ రూరల్ ఏఈ అజయ్ బుధవారం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యమని, ప్రతి ఒక్కరూ వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. అనంతరం వెల్లుల్ల విద్యుత్ ఉప కేంద్రంలో విద్యుత్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటి, వాటిని వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని ఆదేశించారు. ఈ మొక్కలు పెరిగితేనే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, వాటి బాధ్యత సిబ్బందిపై ఉందని తెలిపారు.

## చెత్త వేసిన రెస్టారెంట్ యజమానికి జరిమానా



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 20 మెట్ పల్లి పట్టణంలో రోడ్డుపై ఇష్టానుసారంగా చెత్త వేసిన రెస్టారెంట్ యజమానికి పురపాలక సంఘం కమిషనర్ టి. మోహన్ ఆదేశాలతో రూ. 2000 జరిమానా విధించారు. రోడ్లపై వాహనాలు నిలపడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించని దుకాణదారులపై చర్యలు తీసుకుంటూ, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తో కలిసి అవగాహన కల్పించారు. షాపు యజమానులు రోడ్లపై చెత్త వేస్తే జరిమానా తప్పదని కమిషనర్ హెచ్చరించారు.

## పాఠశాలను ఆకస్మిత తనికి చేసిన ఎంపీడీఓ మహమ్మద్ సలీం




ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 20 ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిడిఓ మహమ్మద్ సలీం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులందరూ సమయానికి హాజరై విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులు మంచి పేరు తెచ్చేలా చదువుకోవాలని తెలిపారు. పాఠశాల ఆస్తులను భద్రంగా ఉంచాలని, కిచెన్ గార్డెన్‌లో పెంచిన కూరగాయలతో విద్యార్థులకు తాజా వంటకాలు అందించాలని ఆదేశించారు.

## టీ పోల్ సాఫ్ట్‌వేర్‌లో జాగ్రత్తగా మ్యాపింగ్ చేయాలి'

### జిల్లా పంచాయతీ అధికారి : మదన్ మోహన్



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 20 జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి మధన్ మెహన్ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పర్యటించి గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ఓటర్లను పోలింగ్ స్టేషన్ల వారీగా టీ పోల్ సాఫ్ట్‌వేర్‌లో జాగ్రత్తగా మ్యాపింగ్ చేయాలని అధికారులను బుధవారం ఆదేశించారు. ఎంపిడిఓ, పిఆర్ ఎఇ, ఎపిఓ, ఎపియం లతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. సాఫ్ట్‌వేర్ పరిశీలన అనంతరం ఆయన ఈ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## బర్త్డే గిఫ్టుగా యూరియా బస్తా బహూకరణ




కథలాపూర్ అమృత్ తెలంగాణ ఆగస్టు 20 యూరియా కష్టాలపై తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర చర్చ నడుస్తున్న వేళ జగిత్యాల జిల్లాలో జరిగిన ఓ సంఘటన చర్చనీయాంశమైంది పుట్టినరోజు జరుపుకున్న రైతుకు తోటి స్నేహితులు యూరియా బస్తా కానుకగా ఇచ్చారు పైగా ఇప్పుడు ఇదే ట్రెండ్ గా మారిందని చర్చ నడుస్తుంది, కథలాపూర్ మండలం తండ్రియాలలో ముక్కెర మధు అనే రైతు పుట్టినరోజు నాడు అతని స్నేహితులు యూరియా బస్తాను బహుమతిగా బహుకరించారు రైతులు యూరియా కోసం పడుతున్న కష్టాలను చూసి ఇచ్చాం అంటున్నారు ఈ తరుణంలో ప్రభుత్వంపై సెటైర్ గా సోషల్ మీడియాలో ఈ ఘటన వైరల్ అవుతుంది మొన్న ఆమధ్య రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం సత్తిరాజు పల్లి గ్రామంలోని ఇలాంటి ఘటనే జరిగింది కిషన్ రెడ్డి అనే రైతు పుట్టినరోజు సందర్భంగా యూరియా బస్తాను బహుమతిగా ఆయన మిత్రులు అందించారు, పలు జిల్లాలో యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతున్నారు నిలబడి పడిగాపులు పడలేక చెప్పుల నుంచుతున్న దృశ్యాలు వెలుగులోకి రావడం చూసాం అందుకే యూరియా కోసం ప్రభుత్వాన్ని బతిమాలడం చూస్తున్నాం పంటలకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచడంలో వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళిక లేకపోవడం మూలంగా కొరత ఏర్పడిందని పలు గ్రామాల్లో రైతులు వాపోతున్నారు అయితే విమర్శల వేల రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ స్పందించారు రైతులకు ఎరువుల అందించడంలో కేంద్రం విఫలమైందనీ రైతులకు సరిపడా యూరియాను అందించలేకపోయిందనీ, ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీలు యూరియా కోసం పోరాడుతున్నారని ఈ నేరాకరుకల్లా యూరియా బస్తాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు

## బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



నివాళులు అర్పిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ భారతదేశ సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికి, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించడం జరిగింది. ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకుని నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి అతి పిన్న వయసులో ప్రధానమంత్రిగా సేవలందించిన ఆధునిక నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. సాంకేతిక టెక్నాలజీ విప్లవం ద్వారా భారత దేశాన్ని ఐటీ, టెలికాం మరియు అంతరిక్ష పరిశోధన రంగాలలో ప్రపంచంలో భారత దేశాన్ని అగ్రగామిగా నిలిచేందుకు కృషిచేసిన మాజీ ప్రధాని, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని అన్నారు. ఆయన పాలనలో పేదరిక నిర్మూలనకు ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చారని అన్నారు. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడు, యువతకు స్ఫూర్తి ప్రధాత రాజీవ్ గాంధీ అన్నారు. ఆయన చూపిన మార్గంలో యువత పయనించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మావల మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ co -ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, NSUI మండల్ అధ్యక్షులు మరసుకోలా గౌతమ్, ex కౌన్సిలర్ మురుతూజా,మాజీ టౌన్ అధ్యక్షులు వసీం, సీనియర్ నాయకులు sk అలీమ్, కొరటి ప్రభాకర్, ఎండీ ఆఫ్సర్, ముత్యాల మహేందర్, ప్రజ్ఞషిల్, షేక్ రహీమ్, ఆఫ్సర్ ఖాన్, మన్సూర్ రెండ్ల రాజన్న, దినేష్ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు

## గణేష్ మండపాల నిర్వాహకులతో ఎస్సై సమావేశం





గొల్ల మాడలో గణేష్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన ఎస్సై




నర్సాపూర్ జి పోలీస్ స్టేషన్లో గణేష్ మండపాల నిర్వాహకులతో ఎస్సై సమావేశం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఆగస్టు20 అమృత్ తెలంగాణ గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నర్సాపూర్ జి మండలానికి చెందిన గణేష్ మండపాల నిర్వాహకులతో ఎస్సై గణేష్ గొల్లమడ, నర్సాపూర్ లో సమావేశాలు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ఎస్ఐ గణేష్, మాట్లాడుతూ ప్రతి గణేష్, మండప నిర్వాహకులు వారి గణేష్ యొక్క వివరాలు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని మరియు గణేష్ నిమజ్జనం రోజు రెండు బాక్సులు మాత్రమే పెట్టుకోవాలని మరియు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించడం జరిగినది.

## చిమ్మ చీకట్లో బోరిగం ప్రజలు

### విద్యుత్ స్తంభాలు ఉన్న విద్యుత్ సరఫరా కనెక్షన్ ఇవ్వకపోవడంతో ప్రజల అవస్థలు

### మా సమస్యను వెంటనే పరిష్కరించాలని ఉన్నత అధికారులకు వేడుకలు



విద్యుత్ స్తంభాలకు కరెంటు కనెక్షన్ ఇవ్వకపోవడంతో బల్బులు వెలుగకపోవడంతో చిమ్మ చీకట్లో మగ్గుతున్న బోరిగం ప్రజలు



విద్యుత్ స్తంభాలకు కరెంటు కనెక్షన్ ఇవ్వకుండా వదిలేసిన దృశ్యం



విద్యుత్ స్తంభాలకు బల్బులు వెలగకపోవడంతో ఆవరించిన చిమ్మ చీకటి

నిర్మల్ జిల్లా సారంగాపూర్ ఆగస్ట 20 అమృత్ తెలంగాణ సారంగాపూర్, మండలంలోని బోరిగం, గ్రామంలో ప్రజలు చీకట్లో మగ్గుతున్నారు విద్యుత్ స్తంభాలు ఉన్న కరెంటు సరఫరా కనెక్షన్ ఇవ్వకపోవడంతో ప్రజలు రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నాం భారీ వర్షాలు కురుస్తున్న ఈ వర్షాకాలంలో రాత్రి సమయంలో రోడ్డుపై వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు విద్యుత్ శాఖ అధికారులు వెంటనే విద్యుత్ స్తంభాలకు కరెంటు కనెక్షన్ ఇచ్చి సమస్యను

## పీహెచ్డీ డాక్టరేట్ పట్టా సాధించిన బాలాజీని అభినందించిన సౌజన్య రమేష్



మద్నూర్ అమృత్ తెలంగాణ: ఉస్మానియా యూనివర్సిటీలో ప్రతిష్టాత్మక చేపట్టినటువంటి 84 వ స్నాతకొత్సవంలో ఇస్రో చైర్మన్ డాక్టర్. వి.నారాయణ చేతుల మీదుగా పీహెచ్డీ డాక్టరేట్ పట్టా అందుకున్న సుర్నార్ బాలాజీ పాకిల్ కి మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పి హెచ్ డి డాక్టరేట్ పట్టా సాధించడానికి ఆయన పడ్డ కష్టాలను మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రత్యేకంగా కొనియాడారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. టి హెచ్ డి పట్టా సాధించడం మండలానికి వన్నె తీసుక వచ్చారని ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వివరిస్తూ బాలాజీ పాటిల్ తండ్రి అంగత్ రావు రావు పాటిల్ సమకాలిన ఉపన్యాసాలలో మానవీయ విలువలు అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ అప్సర్ ఉన్నిసా బేగం పర్యవేక్షణలో హిందీ విభాగంలో దాదాపు 5 సంవత్సరాలు పరిశోధనలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

## అన్న బహూసాటే జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ముధోల్ మాజీ ఎమ్మెల్యేజి విఠల్ రెడ్డి



అన్నభవ్ సాటే జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా తానూర్ ఆగస్టు 20 అమృత్ తెలంగాణ తాండూర్ మండలంలోని జవుల బి గ్రామంలో అన్న బాహుసాటే జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ చైర్మన్ నారాయణరావు పాటిల్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజన్న , మాజీ కోఆప్షన్ నెంబర్ గోవిందరావు పాటిల్, మాజీ సర్పంచులు షేక్ అబ్దుల్ గని, శ్రీనివాసరెడ్డి, సాయినాథ్ మాజీ ఎంపిటిసి బసవేశ్వర్, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు గంగాధర్ నందు సాయిచంద్ లింగ ఉపసర్పంచ్ గోనేకర్ శంకర్, శిల్కే ఆనంద్ దిగంబర్ మరియు కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు ఉన్నారు.

## పంటకు బీమా ఉంటేనే రైతులకు ధీమాలి

### పరామర్శలు కాదు రైతులకు భరోసా కల్పించాలి ఆదిలాబాద్ శాసనసభ్యులు : పాయల్ శంకర్




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రైతులు సాగు చేసే పంటలకు బీమా ఉంటేనే రైతులు ధీమాగా వ్యవసాయం చేసే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇలాంటి విపత్కర సమయాల్లో పాలకుల పరామర్శ కాకుండా మానవతా దృక్పథంతో రైతులకు భరోసా కల్పించాలని ఆయన వెల్లడించారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో గత మూడు, నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను విస్తృతంగా పరిశీలించిన ఆయన అనంతరం బుధవారం మీడియాతో మాట్లాడారు... రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు 10,000 ఇస్తే ఎలాంటి లాభం లేదని మిగతా విత్తనాలను సబ్సిడీలో అందించాలని సూచించారు. అదేవిధంగా కోతకు గురైన భూములను చదును చేసుకునేందుకు ఎన్ఆర్ఈజీఎస్ ను అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పై భారం పడకుండా ఉండేదని, రైతులకు సైతం ఇలాంటి ఇబ్బందులు తప్పేవని అన్నారు. ఇప్పటికే రైతులు 70 నుండి 80 శాతం వరకు పెట్టుబడులు పెట్టారని, సర్వం కోల్పోయిన రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఇలాంటి ప్రకృతి విపత్తుల సమయంలో శాశ్వత పరిష్కారానికై చర్యలు చేపట్టాలని అన్నారు ఈ మీడియా సమావేశంలో బిజెపి నాయకులు బ్రహ్మానంద్ . జోగు రవి లాలా మున్నా ఆకుల ప్రవీణ్ దినేష్ మాటోలియా. సంతోష్ రాకేష్. దయాకర్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఘనంగా ఐటీ విప్లవ పితామహుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



నివాళులు అర్పిస్తున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆధునిక భారత రూపకర్త, ఐటీ విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను నేరడిగొండ పట్టణ కేంద్రంలోని ఆడే గజేందర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ.... రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందని, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్, యువతకు 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు,మాజీ సర్పంచ్ ఆడే జనార్ధన్,మాజీ సర్పంచ్ ఆత్రం నాగేష్, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, సతీష్ నాయక్, బోలశెట్టి రాములు,పాల శంకర్,గంధం నవీన్, కపిల్ జాదవ్,భీమ్ రావు, ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్,ఆత్మ డైరెక్టర్ సింగారపు స్వామి, యండి సద్దాం, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నార్నూర్ మండలం సుంగాపూర్ వెళ్ళే మార్గంలో ఉన్న చెరువు భారీ వర్షాలకు గండి పడడంతో రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్న సందర్భంగా ఈ పరిస్థితిని పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బు గుప్తా పరిశీలించారు.

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ పరిశీలన సందర్భంగా కలెక్టర్ సంబంధిత ఇంజినీరింగ్ శాఖ అధికారులను వెంటనే చర్యలు తీసుకుని రోడ్ మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. రహదారి పునరుద్ధరణ పనులను అత్యవసరంగా చేపట్టి, స్థానికుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన సూచించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తేజాపూర్ గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకుడు



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఆడే గజేందర్


అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి - ఆడే గజేందర్ నేరడిగొండ పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తేజాపూర్ గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకులు శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆడే గజేందర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీలో కార్యకర్తలకు పట్టించుకొనే నాయకుడే లేదని, ఎన్నికల్లో తప్ప వారి ఎప్పుడూ కనిపించరని ఆయన పేర్కొన్నారు బీజేపీతో ఒరుగేదేమి లేదని అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని తెలిపారు కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రతి కార్యకర్తల కంటికి రెప్పల కాపాడుకుంటూ ముందుకు వెళు న్న ఆడే గజేందర్ తీరు మరియు వారు యువకులకు ప్రోత్సహిస్తున్న తీరు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఖచ్చితంగా సముచిత స్థానం కల్పిస్తామని, అందరూ కలిసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు కార్యక్రమంలో నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, యండి సద్దాం, ఆత్మ డైరెక్టర్ సింగారపు స్వామి, రాజేశ్వర్, మౌలానా, అజీమ్, రాంరెడ్డి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి తదితరులు పాల్గొన్నారులి

## జిల్లా రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు.




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి బుధవారం సోన్ మండల కేంద్రంలోని డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రం ఎరువులు, విత్తనాల షాపును జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎరువుల కొరత లేదని, యూరియా, డీఏపీ వంటి ఎరువులు సరిపడా స్టాక్‌లో ఉన్నాయని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల ప్రకారం ఎరువులను వినియోగించాలని సూచించారు. ప్రతి షాపులో ఎరువుల రేటు చార్ట్ తప్పనిసరిగా ప్రదర్శించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షణ నిరంతరం కొనసాగించాలని వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు పాటించేలా, సరైన విధానంలో వ్యవసాయం సాగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ లు సోన్ గోదావరి పుష్కర ఘాటును పరిశీలించారు. భారీ వర్షాలతో గోదావరి నది వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ గణేష్ నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. వర్షాల కారణంగా పంట నష్టం జరిగితే వెంటనే సర్వే పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో ఏఎస్పీ రాజేష్ మీనా, ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్ మల్లేష్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వరద బీభత్సానికి డ్యామేజ్ అయినా వివరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మెడికల్ క్యాంప్, సానిటేశన్, తదితర వాటి పై సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గత కొద్ది రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలో పలు ప్రాంతాల్లో వరదలు ఏర్పడి నష్టాలు సంభవించాయి. ఈ నేపథ్యంలో వరద నష్టాల సర్వే అంచనాల పై సమగ్ర అవగాహన కోసం జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం క్యాంప్ కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్, అదనపు కలెక్టర్, ఆర్డీఓ, సంబంధిత జిల్లా , మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సర్వే నిర్వహించి అంచనాలు తయారు చేయాలనీ, , పునరుద్ధరణ చర్యలు, అవసరమైన సహాయం అందించడం పై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. అలాగే, సౌర విద్యుత్ సంస్థాపన కోసం జిల్లాలోని ప్రభుత్వ భవనాల సర్వే పై కూడా సమీక్ష నిర్వహించి, అనుసరించాల్సిన పద్ధతుల గురించి సూచనలు ఇచ్చారు. అధికారులు ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు చురుగ్గా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి జిల్లాలో వర్షానికి దెబ్బతిన్న పంటలను, రోడ్లు, తదితర వాటి అంచనాలను వేగవంతంగా పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని సూచించారు.. సంబంధిత అధికారులు సర్వే నిర్వహించేటప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పాటు శాశ్వత పరిష్కారానికి మండల, జీపీ ల వారిగా సర్వే చేసి నివేదికలు సమర్పించాలని , విద్యుత్, ఇళ్లలోకి నీరు చేరడం ప్రతీ సారి వర్షాలుపడినప్పుడు ఇదే పరిస్థితి నెలకొంటుందని, దీనికి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు మున్సిపల్, ఇరిగేషన్, తదితర సంబంధిత సిబ్బంది నిర్వహించిన సర్వే అనంతరం సూపర్ చెక్ చేయాలనీ అధికారులను ఆదేశించారు

## శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరగాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

### నిర్మల్ జిల్లాలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల పై పీస్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ పై హిందూ, ముస్లిం ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలవాలని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా జరుపుకోవాలని కోరారు. ప్రజల ఆచార సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలు జరగాలని సూచించారు. ప్రతిష్ఠాపనలు, నిమజ్జనం సహా అన్ని కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగియాలని తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయిలో అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మల్, బైంసా, ఖానాపూర్ పట్టణాల్లో రూట్‌ల వారీగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ మండపం వద్ద సీసీ కెమెరాలు అమర్చాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. నిమజ్జనం జరిగే రూట్లలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, రహదారులు సక్రమంగా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల క్రేన్‌లను సిద్ధం చేయాలని సూచించారు. నిర్మల్, బైంసా, ఖానాపూర్ పట్టణాల్లో నిమజ్జన ప్రాంతాలను అధికారులు ముందుగానే పరిశీలించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీ, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర విభాగాలు పరస్పర సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల విషయంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడతారని తెలిపారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక బందోబస్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఉత్సవాలు మరింత సాఫీగా జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్, రాజేష్ మీనా, బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరావు పటేల్, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శిశువులకు తల్లిపాలు అత్యుత్తమ ఆహారం అని ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.









అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బేబీ ఫీడింగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వలన శిశువుల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా సమృద్ధిగా పోషకాహారం అందుతుందని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, రక్తహీనత, రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందే అవకాశం ఉందని వైద్యులు సూచించారని మంత్రి తెలిపారు . ప్రతి శిశువుకూ తల్లిపాలు అందించాల్సిన అవసరాన్ని వైద్యశాఖ అధికారులు ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆర్డీవో రత్న కళ్యాణి, డీఎమ్అండ్‌హెచ్‌ఓ డా. రాజేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుంగాపూర్ లో నీటి ట్యాంకును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా అటవీ శాఖ అధికారి బాజీరావ్ పాటిల్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గ్రామస్తులు సంప్రదాయ పద్ధతిలో , మేళతాళాలతో స్వాగతం పలికారు. సుంగపూర్ గ్రామం లో పండుగ వాతావరణం గత కొన్నేళ్ళుగా నీటి ఎద్దడి సమస్యకు శాశ్వత పరిష్కారం. సుంగాపూర్ గ్రామం లక్క సాగు కార్యక్రమంలో భాగంగా పాల్గొంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామంలోని 30 కుటుంబాలకు లబ్ధి చేకూరింది. గ్రామ పరిధిలో 500 మోదుగ చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామస్థుల ఆర్థిక స్థితి మెరుగుపడనుంది. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామస్థుల స్పందన శ్లాఘనీయమైనది. పర్యావరణ పరిరక్షణతో పాటు జీవనోపాధికి తోడ్పడే ఈ విధమైన కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తరించాలనే ఆకాంక్ష గ్రామస్థుల్లో కనిపిస్తోంది నార్నూర్ మండలంలోని సుంగాపూర్ లో తాగునీటి సమస్య పరిష్కారం అయినందున గ్రామస్తులు ఆనందం గ్రామాల్లో పండుగా వాతావరణం నెలకొంది. సుంగాపూర్ లో గత కొన్నేళ్లుగా గ్రామస్తులు నీటి ఎద్దడి సమస్యతో బాధపడుతున్న సందర్భంగా శాశ్వత పరిష్కారం కొరకు బావి నుండి పైపులు వేసి గ్రామం లో రెండు నీటి ట్యాంకులను ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమాన్ని బుదవారం జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ ప్రారంభించారు . ఈ సమస్య పరిష్కారానికి కలెక్టరేట్, ఐటిడిఎ నిధులు మంజూరు, అటవీ శాఖ అధికారి సహయ సహకారాలు తో ఫాస్టెస్ట్7 పర్మిషన్ రావడం, గ్రామస్తులు సహకారం , సమిష్టి సమన్వయం తో ఈ సమస్యను పరిష్కరించుకున్నామని తెలిపారు.. ఐటిడిఎ పిఓ మాట్లాడుతూ నీటి సమస్యను పరిష్కరించేందుకు అందరూ సహకారం అందించారని కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారికి ఐటిడిఏ తరపున పాల డబ్బాలు , తదితర అందించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్, దుర్గపటేల్, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి..

భువనగిరి :అమృత్ తెలంగాణ: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలో మూడు రోజులపాటు పారిశుద్ధ్యం పనులకు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రోజు జూమ్ మీటింగ్ ద్వారా డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీవోలు పంచాయతీ సెక్రటరీలు, వైద్య సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న శానిటేషన్ నిర్వహణ లో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరూ పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. మూడు రోజులపాటు అందుబాటులో ఉండి, గ్రామాలలో పారిశుద్ధ్యం పనులు,సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండడానికి చర్యలు చేపట్టాలన్నారు.

గ్రామాలలో దోమలు వ్యాప్తి చెందకుండా ఉండడానికి ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఆయిల్ బాల్స్ ను వాటర్ నిలిచి ఉన్నచోట వేయాలన్నారు. ట్యాంకులలో వాటర్ నిల్వ ఉన్నచోట ఆ నీటి మొత్తాన్ని పారవేయాలి అన్నారు. ఓ హెచ్ యస్ ఆర్ ట్యాంకులను నెలలో మూడు సార్లు క్లీన్ చేయాలన్నారు. ట్యాంకులను బ్లీచింగ్, క్లోరినేషన్ తో క్లీన్ చేసి కొత్త నీటిని నింపాలన్నారు. గ్రామాలలో దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రతి రోజు ఫాగింగ్ చేయించాలన్నారు. వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించి గ్రామాల్లోడెంగ్యూ ,మలేరియా, ఇతర సీజనల్ వ్యాధులు , విష జ్వరాలు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ముందు జాగ్రత్తగా ప్రతి శుక్రవారం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలన్నారు.

పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలో సమన్వయంతో పంచాయతీ, మల్టీపర్పస్ సిబ్బందితో గ్రామంలో అవసరమైన పారిశుద్ధ్య పనులకు చర్యలు చేపట్టాలన్నారు. దోమల ద్వారా డెంగ్యూ ,చికెన్ గున్యా ,మలేరియా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా



అన్ని హ్యాబిటేషన్లలో ఫాగింగ్ చేపట్టాలన్నారు. గ్రామాలలో వర్షానికి పడిపోయిన విద్యుత్ స్తంభాలు, పోల్స్ గుర్తించి మరమ్మత్తులు చేయించాలని ట్రాన్స్కో అధికారులకు తెలిపారు. గ్రామాలలో పాఠశాలలో ,అంగన్ వాడి కేంద్రాలలో పారిశుద్ధ్యం పనులు చేపట్టాలన్నారు. గ్రామాలలో నివసించే ప్రజలకు ప్రాణనష్టం జరగకుండా చూడాలన్నారు. వర్షానికి డ్రైనేజీలలో చెత్తాచెదారం పేరుకుపోకుండా శుభ్రం చేయించాలన్నారు. వర్షం నీరు నిలువ ఉంచకుండా ముందుకు ప్రవహించే లా డ్రైన్లను శుభ్రం చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా మిషన్ భగీరథ అధికారులు గ్రామాల్లో పర్యటించి పైప్ లైన్ లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఈ జూమ్ మీటింగ్ లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళు లర్పించిన భువనగిరి ఎమ్మెల్యే..



భువనగిరి:అమృత్ తెలంగాణ: భారతదేశ మాజీ ప్రధానమంత్రి భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సచివాలయం ఎదురుగా ఉన్న విగ్రహానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రులతో కలిసి భువనగిరి ఎమ్మెల్యే కుంభంఅనిల్ కుమార్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి..

ముధోల్ అమృత్ తెలంగాణ: : ప్రతి ఒక్కరు శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ కోరారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని జీ ఏం పంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన శాంతి కమిటి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పోలాల ,వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగా కుండా శాంతి యుత వాతావరణంలో జరుపుకోని ఆదర్శంగా ఉండాలని సూచించారు.ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల చెప్పిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జనం కార్యక్రమం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజె సౌండ్లను పెట్టుకోవద్దని సూచించారు .ఎలాంటి గొడవలకు తావులే కుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. పోలీసులు నిరంతరం గణేష్ మండపాల నిర్వాహకులకు అందుబాటు లో ఉంటామని తెలిపారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అందరు కలిసిమెలిసి పండుగ ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామఅభివృద్ధికమిటీ సభ్యులు, గ్రామస్తులు కలిసి, అడిషినల్ ఎస్పీ అవినాష్ కుమారును , అలాగేఇటీవల ఉత్తమ



అవార్డు అందుకున్న తహసిల్దార్ శ్రీలత, సీఐ మల్లేష్ ,ఎస్సై బిట్ల పెర్సెస్, పంచాయతీ కార్యదర్శి అన్వర్ ఆలీని. ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉత్సవ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు ధర్మపురి సుదర్శన్, అధ్యక్షులు రోళ్ల రమేష్, మాజీ సర్పంచ్ అనిల్, వీడిసి అధ్యక్షులు విఠల్, దశరథ్, బిజేపి మండల అధ్యక్షుడు కోరి పోతన్న, నాయకులు తాటేవార్ రమేష్, గడ్డం సుభాష్, మైత్రి సాయినాథ్, జాంబుల సాయిప్రసాద్, దేవోజి భూమేష్, ఉత్సవ క మిటీ సభ్యులు, గణపతి మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# పంటకు బీమా ఉంటేనే రైతులకు ధీమా

ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: రైతులు సాగు చేసే పంటలకు బీమా ఉంటేనే రైతులు ధీమాగా వ్యవసాయం చేసే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇలాంటి విపత్కర సమయాల్లో పాలకుల పరామర్శ కాకుండా మానవతా దృక్పథంతో రైతులకు భరోసా కల్పించాలని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో గత మూడు, నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను విస్తృతంగా పరిశీలించిన అనంతరం బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు 10,000 ఇస్తే ఎలాంటి లాభం లేదని మిగతా విత్తనాలను సబ్సిడీలో అందించాలని సూచించారు. అదేవిధంగా కోతకు గురైన



భూములను చదును చేసుకునేందుకు ఎన్ఆర్ఈజీఎస్ ను అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పై భారం పడకుండా ఉండేదని, రైతులకు సైతం ఇలాంటి ఇబ్బందులు తప్పేవని అన్నారు. ఇప్పటికే రైతులు 70 నుండి 80 శాతం వరకు పెట్టుబడులు పెట్టారని, సర్వం కోల్పోయిన రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఇలాంటి ప్రకృతి విపత్తుల సమయంలో శాశ్వత పరిష్కారానికై చర్యలు చేపట్టాలని అన్నారు ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, జోగు రవి, లాలా మున్నా, ఆకుల ప్రవీణ్, దినేష్ మాటోలియా, సంతోష్ రాకేష్, దయాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జ్యోతి పూర్వాజ్.. సింపుల్ గానే హీటెక్కించేసింది



ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఆమె తాజా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. రెస్టారెంట్‌లో కాఫీ లేదా వాటర్ గ్లాస్‌తో ముస్తాబైన ఈ ఫోటోషూట్ చాలా స్టైలిష్ గా, ఫ్రెష్ గా కనిపిస్తోంది. ఈ ఫోటోలలో జ్యోతి మరీ అందంగా మెరిసిపోయింది. రెడ్ నెక్ టాప్, ఓపెన్ హెయిర్ స్టైల్, లైట్ మేకప్‌లో ఆమె లుక్ చాలా ఆకట్టుకుంటోంది. మెగాస్టార్ చుట్టూ హనుమంతుల సందడి కళ్లలో వున్న సాఫ్ట్ ఎక్స్‌ప్రెషన్స్, స్మైలింగ్ ఆమె సౌందర్యాన్ని మరింత మెరిపించాయి. ముఖ్యంగా ఆమె నాచురల్ బ్యూటీకి సోషల్ మీడియా యూజర్లు ఫిదా అవుతున్నారు. ఇటీవల జ్యోతి పూర్వాజ్ కొన్ని టీవీ షోస్, యూట్యూబ్ ఇంటర్వ్యూల ద్వారా పాపులర్ అయింది. ఇప్పటికే కొన్ని చిత్రాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసిందామె. అయితే మోడలింగ్, గ్లామర్ ఫొటోషూట్ల ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇప్పుడు ఆమె వెబ్ సిరీస్‌లు, ఓటీటీ ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో జ్యోతి పూర్వాజ్ కి ఫాలోయింగ్ భారీగానే ఉంది. ప్రతి ఫోటోపోస్ట్‌కు వేలల్లో లైక్స్, వందలలో కామెంట్స్ వస్తుండటంతో ఆమె క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. తన అందాన్ని బోల్డ్‌గా, కాన్ఫిడెంట్‌గా ప్రెజెంట్ చేస్తూ ఫ్యాషన్ ప్రపంచంలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోలు చూస్తుంటే.. ఆమె కెరీర్ కొత్త దిశలో సాగుతుందని, మరిన్ని అవకాశాలు ఆమె కోసం ఎదురుచూస్తున్నాయన్న నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. సింపుల్ కానీ స్టైలిష్ లుక్స్‌లో కనిపిస్తున్న జ్యోతి, నటనతో పాటు గ్లామర్ ఆటిట్యూడ్ తో కూడా అలరిస్తోంది. త్వరలోనే ఓటీటీలు లేదా మ్యూజిక్ వీడియోల ద్వారా మరింతగా ప్రేక్షకుల మన్ననలు పొందే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఇస్మార్ట్ బ్యూటీకి ఈసారైనా హిట్ దక్కేనా?

మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. తెలుగులో అమ్మడు చేసిన మొదటి సినిమా ఈ మాయ పేరేమిటో. కానీ ఆ మూవీ ఆశించిన స్థాయిలో ఆడియన్స్ ను ఆకట్టుకోలేకపోయింది. కావ్య ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే ఏడేళ్లు అవుతుంది. కానీ స్టార్‌డమ్ ను మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. ఈ మాయ పేరేమిటో తర్వాత ఏక్ మినీ కథ సినిమా చేసి ఆ సినిమాను నేరుగా ఓటీటీలో రిలీజ్ చేసి మంచి హిట్ అందుకుంది. ఏక్ మినీ కథ తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని మెప్పిస్తున్న కావ్య తెలుగుతో పాటూ తమిళంలో కూడా సినిమాలు చేస్తూ వస్తోంది. అయితే అన్ని భాషల్లో సినిమాలు చేస్తున్నప్పటికీ కావ్యకి పెద్దగా కలిసి వచ్చింది మాత్రం ఏం లేదు. దీంతో టాలీవుడ్‌నే నమ్ముకుని కావ్య సినిమాలు చేస్తూ వస్తోంది. రెండేళ్ల ముందు వరకు ఏడాదికి ఒక సినిమా చేసుకుంటూ వచ్చిన కావ్య, గతేడాది ఏకంగా నాలుగు సినిమాలు చేసింది. మాస్ మహారాజ రవితేజతో ఈగల్, సందీప్ కిషన్ హీరోగా వచ్చి ఊరు పేరు భైరవకోన, రామ్ పోతినేని తో డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ తో కలిసి విశ్వం సినిమా చేసింది. గతేడాది కావ్య నుంచి వచ్చిన నాలుగు సినిమాల్లో ఊరు పేరు భైరవకోన సినిమా తప్పించి మిగిలినవన్నీ డిజాస్టర్లుగానే నిలిచాయి. ఈ హ్యాట్రిక్




డిజాస్టర్లు కావ్య కెరీర్ పై చాలా ఎఫెక్ట్ చూపించింది. దీంతో అమ్మడికి ఆఫర్లు రాలేదు. ఆఫర్లు రాక కెరీర్లో గ్యాప్ తీసుకున్న కావ్య వెకేషన్ కు వెళ్లి మళ్లీ రీసెంట్ గానే తిరిగొచ్చింది. వెకేషన్ నుంచి వచ్చిన కావ్య ఇప్పుడు తిరిగి సినిమాలపై ఫోకస్ చేసింది. ఈ నేపథ్యంలోనే కావ్య ఓ సినిమాకు కమిటైనట్టు టాక్ వినిపిస్తుంది. ధమాకా డైరెక్టర్ త్రినాథరావు నక్కిన చేయనున్న అప్‌కమింగ్ ప్రాజెక్టులో హీరోయిన్ గా కావ్య ఎంపికైనట్టు ఫిల్మ్ నగర్ లో టాక్ వినిపిస్తోంది.

# పింక్ అందాల బాస్ పార్టీ బ్యూటీ

ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది. మెగాస్టార్ చిరంజీవితో వాల్తేరు వీరయ్య సినిమాలో ఐటెం సాంగ్ చేయడంతో పాటు పలు సినిమాల్లో ఐటం సాంగ్స్ చేయడం ద్వారా సౌత్ ప్రేక్షకులకు సుపరిచితం అయిన బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశి రౌతేలా. ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది.






# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- sigidiamruth404@gmail.com